

ఓం నమోభగవతే శ్రీరమణాయ

# రమణ భాస్కర

సంపుటి : 7 సంచిక : 8 పుష్పం : 21 05-01-2002



RAMANA BHASKARA
**TELUGU SPIRITUAL FORTNIGHT MAGAZINE**
PAGES : 20

**VOL : 7** **ISSUE : 8**

EDITOR
**P.S. RAMA RAJU**

EDITING
**P.H.V. SATYAVATHI**
(HYMA)

**SUBSCRIPTION**
Yearly : **Rs. 150/-**
Each Copy : **Rs. 8/-**

**ADDRESS**
RAMANA BHASKARA
SRI RAMANAKSHETRAM
**JINNURU - 534 265**
W.G.Dt., A.P.

**PUBLISHER**
P.S. RAMARAJU
LAKSHMI MODERN RICE MILL
**ULLAMPARRU - PALAKOL**
☎ 08814 - 24589, 24689

**PRINTER**
SHRIRAM GRAPHICS
BANK STREET - **PALAKOL**
☎ 08814 - 22438, 24278

## ఉన్నదే ఆత్మ

కేవలం ఉన్నదే “ఆత్మ”, అదే భగవంతుడు, అదే అనుగ్రహం. కాని మన స్వరూపం (తత్త్వం) మనకు తెలియని కారణంచేత, ఇది భౌతిక ప్రపంచమనీ, మరొక ఆధ్యాత్మిక ప్రపంచంఉన్నదని భావిస్తున్నాము. కాని ఉన్నది ఒక్కటే, అదేఆత్మ. ”అదే నిజమైన - నేను”. అదే “గురువు”.

మనము బలహీనంగా ఉన్నప్పుడు సమాజానికి ఏమి మేలు చేయగలము? మనము బలవంతుల మవడానికి ముందుగా మన ''నిజస్వరూపాన్ని'' అనుభవంలోనికి తెచ్చుకోవాలి. ఆత్మను స్వరూపంగా అనుభవంలోనికి తెచ్చుకోవడంవల్ల మనము మహోత్కృష్టమైన శక్తిమంతులమవుతాము. అహంకార నాశనంద్వారా స్వరూపాన్ని అనుభవంలోనికి తెచ్చుకోవడమే జ్ఞానం. ఆత్మ “నేను - నేను” అంటూ, మన హృదయంలో నిరంతరం స్పందిస్తోంది. అదే గురువు అదే అనుగ్రహం. ఆత్మను నూతనంగా సంపాదించవలసిన పనిలేదు, కావలసిందల్లా కేవలం ఆత్మే వున్నదని దానికన్నా భిన్నంగా ఏదీ లేదని తెలుసుకోవడమే.

సూర్యుడు కేవలం వెలుతురు మాత్రమే. సూర్యుని దృష్టిలో చీకటేలేదు. అయినప్పటికి మనం సూర్యోదయంతో చీకటి పోయిందని అనుకుంటాం. అదేవిధంగా గురుని దృష్టిలో అజ్ఞానమేలేదు. ఉన్నదే జ్ఞానము. మనచుట్టూ సూర్యకాంతి నిండివున్నా సూర్యుణ్ణి చూడడానికి మనము ఆయనవైపుకు తిరగాలి. అనుగ్రహం ఇప్పుడే, ఇక్కడే నిండియున్నా దాన్ని పొందడానికి మనము సరియైన మార్గాన్ని అనుసరించాలి. అంటే ఆత్మవైపు దృష్టిసారించాలి.

అహంకారం (పరిమిత బుద్ధి) వున్నంతవరకు మన ప్రయత్నం వుండవలసిందే. అహంకారం పడిపోగానే, కర్మకలాపం ఎట్టి ప్రయత్నంలేకుండా అత్యంత సహజంగా సాగిపోతుంది. అహంకారానికి ఆత్మకుగల సంబంధం, సముద్రానికి దానిపైగల నీటి బుడగకుగల సంబంధంలాంటిది. సముద్రంలేకుండా నీటి బుడగ లేనేలేదు, అదేవిధంగా ఆత్మలేకుండా అహంకారం ఉండదు. అహంకారాన్ని పోగొట్టటంకోసం మనం చేయవలసిందల్లా దాని పుట్టినచోటును వెతకటం, ఆ తరువాత అనుగ్రహమే పనిచేస్తుంది. అనుగ్రహము (ఆత్మ), అహంకారాన్ని (మిధ్యా-నేనును) తనలోనికి గుంజివేసిన క్షణాన ఆత్మ “నిజమైన - నేను”గా (స్వరూపంగా) అనుభవమౌతుంది. ఇదియే మానవ జీవిత గమ్యం.

**- చావలి సూర్యనారాయణమూర్తి**
అమలాపురం

ఈ సంచికలో......

**సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ భాషణములు**
19-12-2001 తాడినాడ ........................ 3